న్యాయవాదుల విధుల బహిష్కరణ

లక్షెట్టిపేట, ఆగస్టు 19 : హైదరాబాద్ నాంపల్లి కోర్టు న్యాయవాది సంతోష్‌పై అక్కడి పోలీసులు అక్రమ కేసులు పెట్టి, దాడి చేయడాన్ని నిరసిస్తూ లక్షెట్టిపేట పట్టణ న్యాయవాదులు సోమవారం విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. రోజురోజుకూ న్యాయవాదులకు రక్షణ లేకుండా పోతున్నదన్నారు. న్యాయవాదులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని, అక్కడి పోలీసులు పెట్టిన అక్రమ కేసులను వెంటనే తొలగించడంతో పాటు, కారకకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు గాండ్ల సత్యనారాయణ, రాజేశ్వర్‌రావు, కొమిరెడ్డి సత్తన్న, భూమారెడ్డి, శ్రీధర్, నళినికాంత్, తిరుపతిస్వామి, ప్రదీప్, శివశంకర్, మల్లికార్జున్, తాజుద్దీన్, ఆనంద్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గూడెంలో భక్తుల సందడి

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

దండేపల్లి, ఆగస్టు 19 : శ్రావణమాసం పౌర్ణమి సందర్భంగా దండేపల్లి మండలం గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో సోమవారం భక్తుల సందడి కనిపించింది. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. గుట్ట కింద, పైన సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు ఆచరించారు. రక్షా బంధన్(రాఖీ పౌర్ణమి) సందర్భంగా చుట్టు ప్రక్కల ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జికి సన్మానం

లక్షెట్టిపేట, ఆగస్టు 19 : లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీలో సోమవారం సాయంత్రం హైకోర్టు జడ్జి జస్టిస్ శరత్‌ను జిల్లా జడ్జితో పాటు, స్థానిక జడ్జిలు, న్యాయవాదులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి కుటుంబ సమేతంగా లక్షెట్టిపేట పట్టణంలో ఓ వివాహ వేడుకలకు హాజరయ్యారు. అంతకుముందు ఆర్ అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో ఆయనకు పోలీసులు గౌరవ వందనం చేశారు. జిల్లా న్యాయమూర్తి శ్రీనివాసులు, జూనియర్ సివిల్ జడ్జిలు సంపత్‌తో పాటు, అసదుల్లా షరీఫ్, బార్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు రాజేశ్వర్‌రావు, అక్కల శ్రీధర్, కారుకూరి సురేందర్, నళినికాంత్, పద్మ, పాల్ సుధాకర్, శివశంకర్, ఆర్ ప్రకాశం, గణేశ్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

జయపాల్‌రెడ్డి

దాసరి రమేశ్

దండేపల్లి, ఆగస్టు 19 : పీఆర్టీయూ రాష్ట్ర కార్యదర్శిగా, ఉపాధ్యక్షుడిగా దండేపల్లి మండలం లింగాపూర్ మోడల్ స్కూల్‌కు చెందిన వల్లపు జయపాల్, దాసరి రమేశ్ ఎన్నికైనట్లు మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇప్పరవి, పానుగంటి లక్ష్మణ్ సోమవారం తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంఘర్స్ రాజేశ్వర్‌రావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని వేణుగోపాల్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎస్పీఎంలో గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలి

కాగజ్‌నగర్, ఆగస్టు 19: కాగజ్‌నగర్ పట్టణంలోని సిర్పూర్ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు కోరారు. ఈ మేరకు సోమవారం పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుకు వినతిపత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించడం లేదని, రాజ్యంగా బద్ధంగా కార్మికులకు హక్కులు దక్కడం లేదని స్పష్టం చేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారని, అధికారులకు ఆదేశాల జారీ చేయనున్నట్లు ఆయన చెప్పారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హాంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

బెల్లంపల్లి : మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు రాఖీ కడుతున్న నజీమా

చెన్నూర్ టౌన్ : మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్‌కు రాఖీ కడుతున్న చైర్ పర్సన్ అర్చన గిల్డా

దండేపలి : కేజీబీవీలో చెట్టుకు రాఖీ కడుతున్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ఘనంగా రక్షాబంధన్

బెల్లంపల్లి/చెన్నూర్‌టౌన్/కోటపల్లి/మందమర్రి/సీసీసీ నస్పూర్/దహెగాం/ శ్రీరాంపూర్/దండేపల్లి/జన్నారం/నెన్నెల/కన్నెపల్లి/మంచిర్యాల అర్బన్/హాజీపూర్/కాసిపేట/వేమనపల్లి, ఆగస్టు 19 : జిల్లాలో సోమవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. నువ్వు నాకు రక్ష, నేను నీకు రక్ష అంటూ ఆప్యాయంగా పలుకరించుకున్నారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కొందరు మహిళలు ఇతర ప్రాంతాల్లో ఉన్న తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టేందుకు బయల్దేరారు. అలాగే దూర ప్రాంతాల్లో ఉన్నవారికి పోస్టు, స్విగ్గీ, కొరియర్‌లలో రాఖీలు పంపి, తమ అనుబంధాలను పంచుకున్నారు. కాగా, బస్టాండ్లు, బస్సుల్లో రద్దీ కనిపించింది. రాఖీల దుకాణాలు, స్వీట్ హౌజ్‌లు కిటకిటలాడాయి. బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యకు మున్సిపాలిటీ పరిధి 28వ వార్డు బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నజీమా రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నూనెటి సత్యనారాయణ, 2వ వార్డు అధ్యక్షుడు సబ్బని అరుణ్‌కుమార్‌కు రాఖీ కట్టారు. చెన్నూర్ పట్టణంలో స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్‌కు చైర్‌పర్సన్ అర్చన గిల్డా.., కోటపల్లి మండలకేంద్రంలో మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్ కుమార్‌కు అతని సోదరీమణులు రాఖీలు కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి సింగరేణి ఏరియా జీఎం జీ దేవేందర్‌కు కార్యాలయ మహిళా ఉద్యోగులు రాఖీలు కట్టారు. జీఎం దేవేందర్ ఏరియాలోని ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు, కార్యాలయ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. దహెగాం మండలం కల్వాడ గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు వేడుకలు నిర్వహించారు. నస్పూర్‌కాలనీలో సింగరేణి పారిశుధ్య కార్మికులకు మహిళలు రాఖీలు కట్టారు. శ్రీరాంపూర్ హిమ్మత్‌నగర్‌లో అక్కాచెల్లెళ్లు మమత, మల్లేశ్వరి తమ ఇంటి ఆవరణలో మొక్క నాటారు. దానికి రాఖీ కట్టి, వృక్షాబందన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. దండేపల్లి కేజీబీవీలో విద్యార్థినులు, ఉపాధ్యాయులు చెట్లకు రాఖీలు కట్టారు. జన్నారం, నెన్నెల, తాండూర్, కన్నెపల్లి, భీమిని, కాగజ్‌నగర్, హాజీపూర్, కాసిపేట, వేమనపల్లి మండలాల్లో ఘనంగా నిర్వహించారు.

మందమర్రి : జీఎం దేవేందర్‌కు రాఖీ కడుతున్న మహిళా ఉద్యోగులు

దహెగాం : కల్వాడ ఆశ్రమ పాఠశాలలో రాఖీ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

సీసీసీ నస్పూర్ : నస్పూర్‌కాలనీలో సింగరేణి పారిశుధ్య కార్మికులకు రాఖీ కడుతున్న యువతి

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం

తాండూర్, ఆగస్టు 19 : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని తాండూర్‌లో ఘనంగా నిర్వహించారు. తాండూర్ ఫొటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ ఫొటోగ్రాఫర్లను సన్మానించారు. యూనియన్ సభ్యులు కేక్‌కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్లు మేడిపల్లి చంద్రశేఖర్, పుప్పాల శోభన్, ఎస్‌కే మోయిన్, సబ్బని సమ్మన్న, శ్రీనివాస్, రజి యుద్దీన్, సుధాకర్, పురుషోత్తం, దుర్గాప్రసాద్, వెంకటేశ్, కిరణ్ పాల్గొన్నారు.

కోటపల్లి, ఆగస్టు 19 : కోటపల్లి మండలంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి, ఫొటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు పడమటింటి రంజిత్ కుమార్ నివాళులర్పించారు. అనంతరం కేక్‌కట్ చేసి, శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

లక్షెట్టిపేట, ఆగస్టు 19 : లక్షెట్టిపేట పట్టణంలోని ఐబీలో ఫొటో అండ్ వీడియో గ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కమిటీ సభ్యులు ఫొటోగ్రఫీ సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బొప్పు శ్రీనివాస్, సభ్యులు సురేశ్ తిరుపతి, వినీత్, మల్లేశ్, వరుణ్, భానుచందర్, మధుచారి, తిరుపతి, భాష, శ్రీనివాస్, కమల్, మధు, సతీశ్, కిరణ్, నేతపత్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 19 : జిల్లా కేంద్రంలోని రాంచెరువు పార్క్ పోచమ్మ దేవాలయం వద్ద మంచిర్యాల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు అప్పాసు రామన్న, జిల్లా అధ్యక్షుడు నల్ల సతీశ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గని రవీందర్, కోశాధికారి సీపతి రవి, పట్టణాధ్యక్షుడు రాజాబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి గణేశ్, పట్టణ ఫొటో, వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

బెల్లంపల్లి, ఆగస్టు 19 : బెల్లంపల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే వినోద్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లకు ఎమ్మెల్యే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ నాతరిస్వామి, ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు కుంబాల రాజేశ్, ఆకుల వేణు, శివాని శంకర్, పట్నం చక్రధర్, ముడుపు విక్రమ్, నస్పూరి సందీప్, రఘు, రుకుం ప్రసాద్, ప్రేమ్, జాబిల్లి రాము, బాపన్న, మహేందర్, వేణు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్ రూరల్, ఆగస్టు 17 : పట్టణంలోని లక్ష్మీ ల్యాబ్‌లో ఫొటోగ్రాఫర్లు వేడుకలు ఘనంగా నిర్వహించారు. లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో ఫొటోగ్రాఫర్స్ యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం నేడు బీఆర్ఎస్ ధర్నా

కాగజ్‌నగర్, ఆగస్టు 19 : వ్యవసాయ రైతుల సమస్యలు, రుణమాఫీ కోసం కాగజ్‌నగర్ పట్టణంలోని తెలంగాణ తల్లి చౌరస్తాలో మంగళవారం ధర్నా నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ లెండుగూరే శ్యాంరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలతో రైతులను మోసం చేస్తున్నదని, బడ్జెట్ కేటాయించలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహిస్తున్నామని, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

- వేర్వేరు చోట్ల ఐదుగురికి గాయాలు

మందమర్రి, ఆగస్టు 19 : మందమర్రి మండలం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొక్కలగుట్ట జాతీయ రహదారిపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆసిఫాబాద్ మండలం అడ గ్రామానికి చెందిన మేకల చంద్రశేఖర్ మృతి చెందాడని ఎస్ఐ జీ రాజశేఖర్ తెలిపారు. మేకల చంద్రశేఖర్ తన బంధుమిత్రులతో కలిసి, హైదరాబాద్‌లో వివాహ వేడుకకు హాజరయ్యారు. సోమవారం తెల్లవారుజామున కారులో తిరిగి వస్తూ బొక్కలగుట్ట మైసమ్మ ఆలయ సమీపంలో ఆగి ఉన్న లారీని ఢీ కొట్టడంతో చంద్రశేఖర్ తలకు, చాతిలో బలమైన గాయాలయ్యాయి. స్నేహితులు 108లో మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లే సరికే మృతిచెందాడు. ఎలాంటి ఇండికేటర్స్ వేయకుండా నిర్లక్ష్యంతో లారీని డ్రైవర్ రోడ్డు పక్కన నిలుపడంతో ఈ ప్రమాదం జరిగిందని ఎస్ఐ తెలిపారు. చంద్రశేఖర్ భార్య, మాజీ ఎంపీటీసీ మేకల వనజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

జన్కాపూర్ వద్ద ఇద్దరికి గాయాలు..

కన్నెపల్లి, ఆగస్టు 19 : కన్నెపల్లి మండలంలోని జన్కాపూర్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయి, సిద్ధం పవన్‌కు తీవ్రగాయాలయ్యాయి. జన్కాపూర్ నుంచి వీరాపూర్‌కు బైక్ వెళ్తున్న సాయి, సిద్ధం పవన్‌ను టేకులపల్లి నుంచి బెల్లంపల్లికి వెళ్తున్న పొడిశెట్టి శ్రీకాంత్ కారు ముందు నుంచి ఢీకొట్టడంతో గాయపడ్డారు. బెల్లంపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించగా, పరిస్థితి విషమించడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ తీసుకెళ్లారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు.

బెల్లంపల్లిలో ఇద్దరికి..

బెల్లంపల్లి, ఆగస్టు 19 : బెల్లంపల్లి పట్టణంలోని గంగారాంనగర్ పక్కన గల జాతీయ రహదారి వద్ద ఆదివారం రాత్రి బైక్ ఢీకొట్టడంతో సమ్మయ్యకు తీవ్రగాయాలయ్యాయి. సమ్మయ్య పెరుగు ప్యాకెట్ కొనుగోలు చేసేందుకు రోడ్డు దాటుతుండగా, కాల్‌టెక్స్ నుంచి బైక్‌పై వస్తున్న అభినవ్ ఢీ కొట్టాడు. దీంతో అభినవ్ కూడా కిందపడడంతో గాయాలయ్యాయి. ఇద్దరిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. వన్‌టౌన్ ఎస్ఐ రమేశ్‌ను వివరణ కోరగా, ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

జైపూర్‌లో ఒకరికి..

జైపూర్, ఆగస్టు 19 : జైపూర్ మండల కేంద్రానికి సమీపంలోని వెలిశాల మల్లన్న ఆలయం వద్ద చెన్నూర్–మంచిర్యాల జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో భీమారం ఫారెస్టు బీట్ ఆఫీసర్ కే శివకుమార్‌కు గాయాలయ్యాయి. ఇందారం ఫారెస్టు చెక్‌పోస్టులో విధులు ముగించుకొని, బైక్‌పై భీమారంలోని ఇంటికి వెళ్తుండగా, బైక్ అదుపుతప్పి కింద పడ్డాడు. స్థానికులు వెంటనే మంచిర్యాల దవాఖానకు తరలించారు. మంచిర్యాల ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ రత్నాకర్, సెక్షన్ ఆఫీసర్లు సుధాకర్, రామకృష్ణ, రేపతి దవాఖానకు వెళ్లి, పరామర్శించారు.

పరిసరాల శుభ్రత అందిరి బాధ్యత

తాండూర్, ఆగస్టు 19 : పరిసరాల శుభ్రత అందిరి బాధ్యత అని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ అనిత అన్నారు. మండలంలోని నర్సాపూర్‌లో చేపడుతున్న ఫీవర్ సర్వేను సోమవారం ఆమె పరిశీలించారు. గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు పరిసరాలపై అవగాహన కల్పించాలన్నారు. ఇంటి చుట్టూ చెత్తాచెదారం లేకుండా, మురుగునీరు, ఈగలు, దోమలు వృద్ధి చెందకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. మలేరియా నిర్మూలనకు తగిన సూచనలు సలహాలను సిబ్బందికి వివరించారు.

అవయవాల అమ్మకం జరుగలేదు

- ఐదుగురు అంబులెన్స్ డ్రైవర్లు, ఓనర్ల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీసీపీ భాస్కర్

వివరాలు వెల్లడిస్తున్న మంచిర్యాల డీసీపీ భాస్కర్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 19 : మంచిర్యాలలో మయూరి దవాఖానలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న జైపూర్ మండలం షెట్‌పల్లి గ్రామానికి చెందిన రేపల్లి శ్రీకాంత్‌కు సంబంధించిన అవయావాలు అమ్మకం జరిగినట్లు వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, మృతుడి కుటుంబ సభ్యులను తప్పుదోవ పట్టించిన ఐదుగురు అంబులెన్స్ డ్రైవరు, ఓనర్లను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల డీసీపీ భాస్కర్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఏసీపీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ప్రకాశ్, పట్టణ సీఐ బన్సీలాల్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈ నెల 6న మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో శ్రీకాంత్ విధులు ముగించుకొని బైక్‌పై ఇంటికి వెళ్లే సమయంలో టెకుమట్ల వద్ద అదే గ్రామానికి చెందిన ట్రాక్టర్‌ను ఢీ కొట్టగా, తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు మంచిర్యాలలోని తాను విధులు నిర్వహిస్తున్న మయూరి దవాఖానకే తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ భద్రకాళి దవాఖానకు రెఫర్ చేశారు. శ్రీకాంత్‌ను తన భార్య స్వప్న అంబులెన్స్‌లో కరీంనగర్‌కు తీసుకెళ్తుండగా, మంచిర్యాలకు చెందిన ప్రైవేట్ అంబులెన్స్ డైవర్లు కరినెడ్ల కిరణ్, నార్ల నరేశ్, చాల్‌బలి శ్రావణ్ (నానీ), తాకిరే సాయిరాం మంచిర్యాలలోని ఆర్‌బీహెచ్‌వీ స్కూల్ వద్ద వాహనాన్ని ఆపారు. ఏ దవాఖానకు తీసుకెళ్లన్నారని అడిగారు. భద్రకాళి ఆసుపత్రికి వద్దని, కెల్విన్ దవాఖాకు తీసుకెళ్దామని, అక్కడ మంచి వైద్యులు ఉన్నారని, మంచి చికిత్స చేస్తారని చెప్పి శ్రావణ్, నరేశ్ ఇద్దరు అంబులెన్స్‌లో ఎక్కగా కిరణ్, సాయి ఓ కారులో అంబులెన్సును ఫాలో అయ్యారు. అంబులెన్స్ ఇందారం చేరుకోగానే మరో అంబులెన్స్ డైవర్ తోకల సాగర్‌ను వీరితో పాటు కరీంనగర్ కెల్విన్ దవాఖానకు తీసుకెళ్లారు. అక్కడ స్కానింగ్ లేకపోవడంతో అక్కడ పనిచేసే సురేశ్, ప్రశాంత్ శ్రీశాంత్‌ను కృష్ణ డయాగ్నోస్టిక్ సెంటర్‌కు తరలించారు. అనంతరం మళ్లీ కెల్విన్ దవాఖానకు తీసుకెళ్లారు. రిపోర్టు పరిశీలించిన వైద్యుడు సురేశ్ శ్రీకాంత్ పరిస్థితి విషమంగా ఉన్నదని వెల్లడించారు. హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో అంబులెన్స్ డ్రైవర్లైన కిరణ్, శ్రావణ్, నరేశ్, సాయి, సాగర్ వేరే అంబులెన్స్ మాట్లాడి కెల్విన్‌లో బిల్లు చెలించి, శ్రీకాంత్‌ను హైదరాబాద్ యశోదకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో శ్రీకాంత్ పరిస్థితి సీరియస్‌గా ఉన్నదని, మెదడు బాగా దెబ్బతిన్నదని, అవయవాలు డొనేట్ చేస్తే బాగుంటుందేమోనన అంబులెన్స్ డ్రైవర్లు శ్రీకాంత్ భార్య స్వప్న, బావమరిదికి చెప్పుకుంటూ వచ్చారు. ఇది ఇలా ఉండగా, గజ్వేల్ మార్గమధ్యంలో (శ్రీకాంత్‌ను యశోదకు తీసుకవెళ్తున్న సమయంలో) శ్రీకాంత్ కుటుంబ సభ్యులకు యాదగిరి అనే వ్యక్తి నుంచి ఫోన్ కాల్ వచ్చింది. శ్రీకాంత్‌ను కామినేనికి తీసుకురండని, మంచి వైద్యంతో పాటు, బిల్లులో రాయితీ ఉంటుందని చెప్పాడు. దీంతో వారు కామినేనికి వెళ్లారు. ఆ దవాఖానకు అనుబంధంగా వైద్య కళాశాల ఉండడంతో ఫీజు కన్వెన్షన్ నిమిత్తం కేహెచ్‌బీఎల్ స్కీం ద్వారా శ్రీకాంత్‌ను అడ్మిట్ చేసుకొని, అక్కడ వైద్యులు రెండు రోజుల పాటు చికిత్స అందించారు. అనంతరం ఈ నెల 8న బ్రెయిన్ డెడ్ అయినట్లు ధ్రువీకరించారు. కామినేని దవాఖాన ద్వారా అవయవదానం చేసేందుకు జీవన్ దాన్ స్కీం అందుబాటులో ఉన్నదని, బ్రెయిన్ డెడ్ అయినందున శ్రీకాంత్ అవయవాలను దానం చేసేందుకు కుటుంబసభ్యులకు అక్కడి వైద్యులు అవగాహన కల్పించగా, వారు అంగీకరించారు. అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఇంటికి తీసుకవచ్చి అంత్యక్రియలు జరిపించారు. కాగా, మంచిర్యాలకు చెందిన అంబులెన్స్ డ్రైవర్లు.. అవయవదానం చేయాలని కోరినప్పుడు శ్రీకాంత్ కుటుంబ సభ్యులు ఒప్పుకోకపోవడం, తమకు కమీషన్ రాలేదన్న అక్కసుతో శ్రీకాంత్ బావమరిది రాజుకు ఫోన్ చేసి, అవయవాలను దానం చేసి డబ్బు పొందాడని అసత్య ప్రచారం చేశారు. మంచిర్యాల మయూరి దవాఖాన డాక్టర్ న్యూరో స్పెషలిస్టుకు రెఫర్ చేయగా, కేవలం కమీషన్ కోసమే శ్రీకాంత్ భార్యను మభ్యపెట్టి న్యూరోస్పెషలిస్టు లేని కరీంనగర్‌లోని కెల్విన్ దవాఖాకు తీసుకవెళ్లి, సరైన సమయంలో వైద్యం అందకుండా చేశారు. ఈ కారణంగా ఆ ఐదుగురినీ అరెస్ట్ చేసినట్లు డీసీపీ వెల్లడించారు. ఈ కేసు విషయంలో సాంకేతిక ఆధారాలు, హైదరాబాద్‌లో వీరికి సహకరించి వారి గురించి విచారించాల్సి ఉందన్నారు. వీరిని కస్టడీ తీసుకొని దర్యాప్తు కొనసాగిస్తామని పేర్కొన్నారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చనున్నట్లు వివరించారు. శ్రీకాంత్ మృతదేహాన్ని అప్పగించే సమయంలో కామినేని దవాఖాన సిబ్బంది రూ.3 లక్షలు ఇచ్చినట్లు కుటుంబ సభ్యులకు మీడియాకు చెప్పారని డీసీపీని వివరణ కోరగా, ఈ విషయం బాధితులు తమ దృష్టికి తీసుకురాలేదని తెలిపారు. దానిపై విచాణ చేపడుతామని వివరించారు.

ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభం

వేమనపల్లి, ఆగస్టు 19 : వేమనపల్లి ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు హెచ్ఎం శ్రీధర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 11 వరకు అడ్మిషన్లు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు అడ్మిషన్లు పొందాలని, వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

వ్యవసాయ అధికారి బాధ్యతలు

మందమర్రి రూరల్, ఆగస్టు 19 : మందమర్రి మండల వ్యవసాయ అధికారిగా గాదర్ల కిరణ్మయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన రాజేశం బదిలీపై వెళ్లారు. తాండూర్ మండలం కిరణ్మయి బదిలీపై మందమర్రికి వచ్చారు. రైతులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తమను సంప్రదించాలని తెలిపారు.

చింతగూడ ఏఈవో..

జన్నారం, ఆగస్టు 19 : మండలంలోని చింతగూడ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా కాండ్రపు లవన్‌కృష్ణ సోమవారం బాధ్యతలు చేపటారు. సాధారణ బదిలీలో భాగంగా కన్నెపెల్లి మండలం నుంచి ఇక్కడికి బదిలీపై వచ్చారు. క్లస్టర్ పరిధిలోని రైతుల సమస్యలు, సందేహాలు ఉంటే తనను సంప్రదించాలని తెలిపారు.

యజ్ఞోపవీతధారణ

దండేపల్లి, ఆగస్టు 19 : జంధ్యాల పౌర్ణమి సందర్భంగా దండేపల్లి భక్త మార్కండేయస్వామి ఆలయంలో పురోహితుల వేద మంత్రోచ్చరణల నడుమ పద్మశాలీలు సోమవారం యజ్ఞోపవీతాలను ధరించారు. ముందుగా స్వామికి పూజలు నిర్వహించారు. అనంతరం యజ్ఞోపవీతధారణ చేసి, జవ అర్చనాథులను నిర్వహించారు.

చెన్నూర్ టౌన్, ఆగస్టు 19 : బ్రాహ్మణ సే